# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 339 పేజీలు - 6 మంగళవారం 29 అక్టోబర్ 2024


## ఏటా లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగే లక్ష్యం: మంత్రి తుమ్మల

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 28 :** తెలంగాణ రాష్ట్రంలో లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లిలో తుమ్మల మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. "ఇటీవల తన మలేషియా పర్యటన వివరాలు వెల్లడించారు. మలేషియాలో ఆయిల్‌పామ్ సాగే ప్రధాన పంట. మలేషియా కంటే మనవద్దే సారవంతమైన భూములున్నాయి. ప్రభుత్వం సాయం చేస్తే పామాయిల్‌ను అధికంగా సాగు చేయవచ్చు. మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగే లక్ష్యం" అని చెప్పారు. అలాగే, అశ్వారావుపేట రోడ్డు విస్తరణ పనుల్లో ఎవరికీ అన్యాయం జరగకూడదని, భూవివాదాల్లో జోక్యం చేసుకుంటున్న దమ్మపేట ఎస్ఐపై మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మంత్రి పొంగులేటికి సిఎం రేవంత్ శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 28 :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు సీఎం తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, తోటి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు శభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టారు.

# టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

- సెయిన్ ప్రధానితో రోడ్ షో
- లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ




**తొలి అక్షరం/గాంధీనగర్,అక్టోబర్ 28 :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు (సోమవారం) ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయోగిస్తారు. మన దేశంలో మొట్టమొదటి ప్రైవేటురంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఇదే కావడం గమనార్హం. ఒప్పందంలో

వివరాలు 2లో

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు



- 11 నెలల పాలనలో అన్నీ మోసలే
- నిరుద్యోగులకు భృతి లేదు..నియామకాలు లేవు
- ఫీజు రియంబర్స్‌మెంట్..రైతు భరోసా ఏమ్మైంది
- ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది
- రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 28 :** రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు.

వివరాలు 2లో

## 'గగన్‌యాన్' మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్ 28 :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మినిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ కొత్త షెడ్యూల్‌ను వెల్లడించారు. చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి సరికొత్త చరిత్ర

వివరాలు 2లో


2లో

## రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు

## నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు

2లో



## మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

- వారి వివరాలు వెంటనే ప్రకటించండి
- తప్పు చేసినా ఇంకా బుకాయింపా
- కెటిఆర్ తీరుపై షబ్బీర్ అలీ మండిపాటు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 28 :** మీ బామ్మర్ది ఫామ్ హౌస్‌లో దొరికిన డ్రగ్స్, లిక్కర్, అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు అన్ని బయటపెట్టాలని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. జన్వాడలో కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ ఘటనపై షబ్బీర్ అలీ స్పందించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. . అడ్డంగా దొరికి కూడా బుకాయించడానికి సిగ్గు, శరం ఉందా కేటీఆర్ అంటూ ఘాటు విమర్శలు చేశారు. ముందుగా కేటీఆర్ నార్కో టెస్ట్ చేయించుకోవాలని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. ప్రతి వారం కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీ పెడుతున్నారని పోలీసులకు సమాచారం ఉందని.. పక్కా ఇన్ఫర్మేషన్‌తోనే పోలీసులు దాడి చేశారని తెలిపారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌కు నాకు సంబంధం లేదు అన్నావ్.. హైడ్రా ఎపిసోడ్‌తో నా దోస్త్ ఫామ్ హౌస్ అన్నావ్.. ఇప్పుడేమో మా బామ్మర్ది ఇల్లు అంటున్నావ్.. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్దాలేనని విమర్శించారు. పార్టీలో లీటర్ లిక్కర్, 6 బీర్లు మాత్రమే ఉండాలని ఎక్సైజ్ నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ పార్టీలో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడిందని

వివరాలు 2లో

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన

- డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ





**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 28:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో మొత్తం 70 మంది డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో

వివరాలు 2లో

## కాళేశ్వరం డిపిఆర్‌కు కెసిఆర్ ఆమోదం

- విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 28 :** కాళేశ్వరం డీపీఆర్‌ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై విచారణ సాగింది. ఇందుకు సంబంధించిన దస్త్రాలను కమిషన్‌కు అందించారు. కాళేశ్వరం డిజైన్లను ÷నైల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్‌కు సంబంధించిన దస్త్రాలు, మూడు బ్యారేజీల వివరాలను సమర్పించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

## భువనగిరిలో రిమాండ్ ఖైదీ పరార్ ?

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 28 :** భువనగిరి సబ్ జైలు రిమాండ్ ఖైదీ భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ నుంచి పరారయ్యాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఈనెల 17వ తేదీన భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసులో మహ్మద్ ఖాజా ఖాన్ అనే వ్యక్తిని జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా భువనగిరి సబ్ జైలుకు తరలించారు. 22వ తేదీన మెడికల్ చెక్ అప్ నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లిన సమయంలో పోలీసుల కళ్లు కప్పి పరారయ్యాడు. పరారైన ఖైదీ విషయం బయటకి రాకుండా జైలు సిబ్బంది జాగ్రత్తపడ్డట్లు సమాచారం. అనంతరం ఖైదీని పట్టుకొని సబ్ జైలుకు తరలించారు.

## మోమోస్ తిని మహిళ మృతి

### - మరో 50మందికి అస్వస్థత

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 28 :** మోమోస్ తిని మహిళ మృతిచెందగా.. సుమారు 50 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన బంజారాహిల్స్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. అస్వస్థతకు గురైన వారు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరీ శంకర్ కాలనీలో శుక్రవారం జరిగిన సంతలో మోమోస్ విక్రయించారు. సింగాడకుంట బస్తీకి చెందిన రేష్మ బేగం (31)తో పాటు ఆమె పిల్లలు, ఆయా బస్తీల్లోని సుమారు 50 మంది వీటిని తిన్నారు. వీరందరికీ శనివారం నుంచి వాంతులు, విరేచనాలు ప్రారంభమయ్యాయి. దీంతో బంజారాహిల్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పలు ఆస్పత్రుల్లో చేరారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మోమోస్ తిన్నవారిలో దాదాపు 10 మంది మైనర్లు ఉన్నారు. రేష్మ బేగం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో ఆమె మృతిచెందారు. ఈ సంఘటనపై ఇప్పటికే బాధితులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో మోమోస్ విక్రయించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుల కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయిస్తున్నారు. మోమోస్‌తో పాటు ఇచ్చే మయోనైజ్, మిర్చి చట్నీ కలుషితమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 28:** హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్ని స్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమి కూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిఎన్ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్-1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

## సచివాలయం వద్ద 144 సెక్షన్ అమలు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 28:** తెలంగాణ సచివాలయపరిధిలో ఆంక్షలు విధించారు. ముట్టడి చర్యలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందన్నారు. పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం, పోలీసు శాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు షేర్, లైక్ చేయొద్దన్నారు. తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భద్రాచలం ప్రసాద నెయ్యి స్వచ్ఛమే



**తొలి అక్షరం/భద్రాచలం,అక్టోబర్ 28:** భద్రాచలం సీతారామ చంద్రస్వామి ఆలయంలో స్వామివారి నివేదనకు, ప్రసాదాల కోసం వాడే ముడిసరకులు నాణ్యమైనవేనని హైదరా బాద్ ఫుడ్ లేబొరేటరీ నిర్ధరించింది. తిరుమలలో లడ్డూ తయా రీకి కల్తీ నెయ్యిని వినియోగించారంటూ వార్తలు వచ్చిన నేపథ్య ంలో భద్రాచలం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్ రమాదేవి అప్రమత్తమయ్యారు. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ఉపయోగించే ముడిసరకుల నమూనాలను హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. క్షుణ్నంగా పరిశీలించిన అధికారులు.. ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి, పప్పు దినుసులు, బియ్యం అన్నీ నాణ్యమైనవేనని నిర్ధరించారు. దేవస్థానానికి నివేదిక అందినట్లు ఈవో రమాదేవి తెలిపారు.

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷-డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 28 :** జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది.కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.


## టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఈ ఫెసిలిటీలో మొత్తం 40 విమానాలను తయారు చేస్తారు. ఏవియేషన్ దిగ్గజ కంపెనీ 'ఎయిర్‌బస్' నేరుగా 16 విమానాలను భారత్‌కు అందించనుంది. టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీ ప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. సైనిక విమానాల తయారీ కోసం భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రైవేట్ రంగ ప్లాంట్ ఇదేనని తెలిపింది. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ భారత్‌లో 40 విమానాలను తయారు చేసే బాధ్యతలు తీసుకుంటుంది. ఈ ఫెసిలిటీ దేశంలోనే తొలి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌గా నిలిచింది. తయారీ నుంచి అమరిక వరకు సమస్థ వ్యవస్థ ఇక్కడే ఉంటుంది. విమానాలను టెస్టింగ్ చేయడం నుంచి డెలివరీకి అవసరమైన అర్హత ప్రమాణాలను కూడా ఇక్కడే నిర్వహిస్తారు" అని పేర్కొంది. కాగా టాటా కంపెనీలతోపాటు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ ప్రభుత్వ కంపెనీలతో పాటు ప్రైవేట్ రంగానికి చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా కంపెనీలు కూడా తమ సహకారాన్ని అందించనున్నాయి. కాగా వడోదరలో ఏర్పాటు చేసిన ఫైనల్ అసెంబ్లీ లైన్‌కు అక్టోబర్ 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తయ్యి అందుబాటులోకి రావడంతో ఇవాళ ప్రారంభించారు.

## మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

(మొదటి పేజీ తరువాయి)



అన్నారు. చట్టం తెలిసిన వ్యక్తులే తప్పులు చేస్తే పోలీసులు కేసులు పెట్టక పోతే ఏం చేస్తారని నిలదీశారు. జన్వాడ ఫామ్ హౌస్ ఘటనపై త్వరలో వాస్తవాలు అన్ని ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌పై డ్రోన్ ఎగరేసి వాస్తవాలు బయటపెట్టినందుకు చిన్న పిట్టి కేసులో ఆ రోజు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వం జైల్లో పెట్టింది. అండర్ ట్రయల్ ముద్దాయిగా జైల్లో పెట్టి రేవంత్ రెడ్డిని చంపాలని చూశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు జైల్లో రేవంత్ రెడ్డి హత్యకు కుట్ర చేస్తే.. ప్రజల అతడిని ముఖ్యమంత్రిని చేశారన్నారు. కేటీఆర్ హవాయి చెప్పల్ నుండి హవాయి జహజ్ వరకు ఎదిగారు. ఈ ఆస్తులన్నీ ఎక్కడి నుండి వచ్చాయో ఆయన ఆస్తులపై ప్రభుత్వం విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసు విచారణలు అన్ని సీఎం క్యాంప్ ఆఫీసులో జరిగాయి.. కేసీఆర్ ఏమైనా జడ్జా అని ప్రశ్నించారు.

## 'గగన్‌యాన్' మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్

(మొదటి పేజీ తరువాయి)

ఊపుతో.. తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గగన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతం తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది రేయింబవళ్లు చేసిన కృషితో ఈ మిషన్ సిద్ధమవుతున్నట్లు ఇస్రో చీఫ్ ఇటీవలే వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నది. ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరుగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయితా పడుతూ వచ్చింది. ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది. మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. వచ్చే ఏడాది అంటే 2025లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)




ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్?వర్లు జరిగాయి. ఈ మేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, ధరణి స్థానంలో భూమాత, పెండింగ్ భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేకాంశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు తెలిస్తోంది.

## మహబూబాబాద్ ఎస్పీని కలిసిన తొర్రూర్ నూతన డిఎస్పి కృష్ణ కిషోర్



**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 28:** తొర్రుర్ డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కలిసిన డిఎస్పీ టీ. కృష్ణ కిషోర్.గతంలో వరపర్తి డిఎస్పీ గా విధులు నిర్వహించడం జరిగింది.

## కొమ్ము రాజేందర్ యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



**తొలి అక్షరం/నెక్కొండ,అక్టోబర్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మిత్రుడు,ఎస్ఎస్సి క్లాస్ మేట్స్ తరపున జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు,నేషనల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఎన్నో అవార్డులు అందుకొని, జాతీయ, అంతర్జాతీయ బాడ్మింటన్ పోటీలలో అంపైర్ గా రాణిస్తూ ,ఈ సంవత్సరం పారిస్ లో జరిగిన పారా ఒలింపిక్స్ లో పాల్గొని అంపైర్ గా విధులు నిర్వర్తించి నెక్కొండ మండల కీర్తిని దేశం నలుమూలల చాటి చెప్పి నేటితరం యువకులకు ఆదర్శంగా నిలుస్తున్న కొమ్ము రాజేందర్ కి మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ చిన్ననాటి మిత్రునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నెక్కొండ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్.

## మహబూబాబాద్ జిల్లా నూతన అడిషనల్ కలెక్టర్‌గా డి వెంకట మాధవరావు

**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 28:** మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.డేవిడ్ ములుగు జిల్లాకు బదిలీ, ఆయన స్థానంలో షాద్ నగర్ నుండి బదిలీ పై డి.వెంకట మాధవ రావు మహబూబాబాద్ జిల్లాకు వచ్చారు.

## కొంకపాకలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 28:** పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన వర్కాల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈ రోజున మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించనైనది ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఆర్ ఎస్ పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు శ్రీనివాస్ బొక్కల ప్రభాకర్ పాల్గొన్నారు

## ముస్లిం నిరుపేదరాలకు బియ్యం వితరణ

**- చేసిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డ గురవయ్య**



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,అక్టోబర్ 28:** పొంగులేటి శ్రీనన్న పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పిండిప్రోలు యాదవ సంఘం అధక్షులు దొడ్డ గురవయ్య ఆధ్వర్యంలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధురాలు షేక్ బియ్యమ్మ కు 25 కేజీల రైస్ ప్యాకెట్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావూరి యాకుబ్ రావు మండల యువజన కాంగ్రెస్ నాయకులు దూదిమెట్ల వెంకట్ మైనార్టీ నాయకులు షేక్ జానీ సలీం లాలు నజీర్ రషీద్ యాకోబ జైల శేషాభి కరీంబి హమీద పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ర్యాలి

**● ప్రజా పాలన ఏర్పాటు సవంత్సర కాలం సంబురాలు జరుపుకోకముందే స్కాలర్షిప్ విడుదల చేయండి ● లేకపోతే విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సరికం చేయాల్సి వస్తుంది ● ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్,కో కన్వీనర్ పట్ల మధు, గుగులోతు సూర్య ప్రకాష్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 28:**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మురళీ నాయక్ కార్యాలయం ముట్టడి దాదాపు కిలోమీటరు మేరకు ర్యాలీ నిర్వహించి వందలాదిమందితో హోరెత్తిన నినాదాలురాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పాటై దాదాపు సంవత్సర కాలంగా గడుస్తున్నా కూడా ఇంతవరకు విద్యార్థులను పట్టించుకోవడం లేదు అంటే కేవలం విద్యా వ్యతిరేక పాలనే అని ప్రభుత్వాన్ని విమర్శించిన ఎస్ఎఫ్ఐ నేతలుగత ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వం చేయకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతి బాస్, కన్వినింగ్ కమిటీ సభ్యులు బానోత్ సింహాద్రి, భూక్యా రాజేష్ , గుండ్ల రాకేష్, కొలిపాక వీరేందర్, పట్టణ నాయకులు చరణ్, బొందు,రంజిత్,అరుణ్, ప్రసాద్ కళ్యాణ్, అఖిల,అనితా విద్యార్థులు పాల్గొన్నారు.

## నెక్కొండలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి: బి.ఆర్.యస్ నేతల డిమాండ్



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకత్వం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గన్ని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హెల్త్ హబ్ గా తయారు చేయడం జరిగింది. అందులో నర్సంపేటకు ఎవరు ఊహించని మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల జిల్లా హాస్పిటల్ ను ఏర్పాటుచేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారు. అదేవిధంగా నెక్కొండ మండలానికి కూడా సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసమే ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేత ప్రతిపాదనలో సిద్ధం చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు,అదేవిదంగా నర్సంపేట లో ఉన్న సివిల్ హాస్పిటల్ వర్ధన్నపేట కూ తరలిస్తున్నారని సమాచారం కావున ఇప్పుడున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ,నెక్కొండలోని సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని వారు మాట్లాడారు,నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే నెక్కొండ మండల ప్రజల తో పాటు చుట్టూ పక్క మండలాల పరిసర గ్రామాల పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి వీలుగా ఉంటుంది అని,వారు తెలిపారు, కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మీద దృష్టి పెట్టక కేవలం బి ఆర్ యస్ నాయకులను కార్యకర్తల ను అనగాదొక్కలని చూస్తున్నారని,మీరు ఎంత అనగాదొక్కలని చుసిన మా పార్టీ నాయకులు కార్యకర్తలు అంతకు రెట్టింపు ఉత్సహం తో పని చేస్తారని మాట్లాడారు,నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయకపోతే ఈ దీపావళి పండగ తరువాత మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ తరుపున పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారుమండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ జడ్పీటీసి సరోజ హరికిషన్ నాయక్,సొసైటీ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,గాదె భద్రయ్య,కారింగుల సురేష్ గౌడ్,వాగ్య నాయక్,లింగ్య,తోట సాంబయ్య,బొల్లెబోయిన వీరస్వామి,పట్టణ మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,దాసరి శ్రీనివాస్, మాతంగి రాజు, ఖలీల్, సూరయ్య, నవీన్‌పాల్గొన్నారు.

## పట్టా హక్కుల సాధనకై భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ శాక మహాసభ



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 28:** బిల్లా భూపాల్ రెడ్డి అధ్యక్షతన పాపయ్య పేట గ్రామంలో,ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇసంపల్లి బాబు,మండల శాఖ కార్యదర్శి నమిండ్ల స్వామి,పర్వతగిరి మండల శాఖ బాధ్యులు యాకూబ్ మండల శాఖ కార్యవర్గ సభ్యురాలు మొగులోజు శారద, భూక్య సమ్మయ్య నాయక్ ఉప్పరపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పరికి మధుకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసంపల్లి బాబు మాట్లాడుతూ పాపయ్యపేట గ్రామంలో భూ సమస్యలు చాలా ఉన్నాయని వాటిపై పట్టాహక్కుల సాధనకై రైతులు పోరాటానికి సన్నద్ధం కావాలని అన్నారు అట్లాగే ఆరు గ్యారెంటీ ల సంక్షేమ పథకాలను నిరంతర ప్రక్రియగా అంటూ ప్రభుత్వం విఫలమైందన్నారు,రుణమాఫీ ఇప్పటివరకు పూర్తిగా జరగలేదని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అవలంబించడం లేదని వాటికి వ్యతిరేకంగా పోరాడాలని డిమాండ్ చేశారు. జాతీయ అంతర్జాతీయ విధానంలో మతోన్మాదానికి కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టుచున్నదని తెలిపారు. అట్టి వాటిని ఖండించాలి అని డిమాండ్ చేశారు, అనంతరం గత మూడు సంవత్సరాల లో మహాసభలో కార్యదర్శి అబ్బదాసి అశోక్ మాట్లాడుతూ గ్రామంలో సర్వే నెంబర్ నుండి 133/127 గురించి తెలిపారు. గ్రామంలో 132/2 లో గల భూములపై రైతులు పట్టా హక్కుల కోసం ఇబ్బందులుపడుతున్నారానీ సుద్దరేవుల కట్టు వద్ద రాకపోకల సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతులకు సౌకర్యం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ యానాదుల వారికి సెంటు వ్యవసాయ భూమి కూడా లేదని అట్టివారిని వ్యవసాయ కార్మికులు గా గుర్తించి వారిని ఆదుకోవాలని కోరారు. అనంతరం గ్రామ మహాసభలో నూతన కార్యదర్శిగా తిరిగి అబ్బదాసి అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,మొగిలి జనార్దన్ రెడ్డి, చీనూరి యాకయ్య ,చేనూరి యాకమ్మ పాల్గొని ఎన్నుకున్నారు.

## నూతన విరాట్ రెస్టారెంట్ ప్రారంభించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్



**తొలి అక్షరం/నరసింహుల పేట, అక్టోబర్ 28:** మండల కేంద్రంలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన విరాట్.ఫ్యామిలీ రెస్టారెంట్.ను కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు జినూకల రమేష్ ప్రారంభించారు.అనంతరం రెస్టారెంట్ ఓనర్ నాగేష్ పార్టీ అధ్యక్షులకు రమేష్‌కు శాలువా కప్పిసన్మానించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కరుదుల రామకృష్ణ. దేవిలాల్. రాజేందర్. శ్రీను. పి ఎస్ సి డైరెక్టర్.రజనీకాంత్ రెడ్డి. లక్ష్మణ్. తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దంతాలపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



అధ్యక్షులు చిల్ల నిరంజన్



ప్రధాన కార్యదర్శి ఉడుగుల ఐలేష్



ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న



ప్రెస్ క్లబ్ మండల సహాయ కార్యదర్శి పంతం విజయేందర్

**తొలి అక్షరం/దంతాలపల్లి, అక్టోబర్ 28:** దంతాలపల్లి మండలంలోని ప్రింట్ మరియుఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం టీజేఏ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల అందరి సమక్షంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిల్ల నిరంజన్, గౌరవ అధ్యక్షులు గులగట్టు దాసు, ప్రధానకార్యదర్శి ఉడుగుల ఐలేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న, కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి పంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, గౌరవ సలహాదారు భూపతి కాశయ్య,కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ మాట్లాడుతూ రిపోర్టర్లు అందరూ ఐక్యమత్యం తో ఉన్నప్పుడు మాత్రమే మన సంఘం అభివృద్ధి జరిగి,మన హక్కుల కోసము పోరాడి సాధించుకోవచ్చు అని అన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిజేశారు అలాగే జర్నలిస్ట సమస్యలపై నిరంతరం పోరాడుతు,కలం కార్మికులందరికి న్యాయం చేకూరేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఐజేయు జిల్లా నాయకులు ఏ.అశోక్, కృష్ణ, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, పాల్గొన్నారు.

## నెక్కొండలో రక్తదానం చేసిన నక్షత్ర యూత్ సభ్యులు

**● నక్షత్ర యూత్ అసోసియేషన్ సభ్యులను యువత ఆదర్శంగా తీసుకోవాలి నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్**



**తొలి అక్షరం/నెక్కొండ, అక్టోబర్ 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమంలో నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, ఎస్పై మహేందర్, తో కలిసి రక్తదానం చేసిన నెక్కొండ మండల కేంద్రానికి చెందిన నక్షత్ర యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతి సంవత్సరం పోలీసు వారు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో గత మూడు సంవత్సరములుగా పాల్గొంటూ రక్తదానం చేస్తున్న నక్షత్ర యూత్ సభ్యులని నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్రెడ్డి,నర్సంపేట కోర్టు ఏజీపి బండి శివకుమార్ లు ప్రాణం విలువ తెలిసిన వారే రక్తదానం చేస్తారంటూ నక్షత్ర యూత్ సభ్యులను అభినందించారు. నెక్కొండ మండల యువకులంతా నక్షత్ర యూత్ వారిని ఆదర్శంగా తీసుకోవాలని యువతకి సూచించారు ఈ కార్యక్రమంలో నక్షత్ర యూత్ అధ్యక్షులు సింగం అరుణ్,గంద్రకోటి నరేందర్, మోతె విక్కి, బైరు రజనీకాంత్, బోల్ల, రంజిత్ యాదవ్, కొంగర దినేష్,ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## నియమక పత్రం అందుకున్న లింగాపురం గ్రామానికి చెందిన నమిడ్ల సురేష్



**తొలి అక్షరం/చెన్నారావుపేట, అక్టోబర్ 28:** రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, మహిళా అధ్యక్షు రాలు జ్యోతి రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షు లు చీమ శ్రీనివాస్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరావు , వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ లు వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం లోని లింగపురం గ్రామానికి చెందిన నమిడ్ల సురేష్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి గా నియమించడం నియమించ డం జరిగింది ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం తో నన్ను నియమిం చిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీకి, డివిజన్, మండల కమిటీల నాయకులకు అందరికి ధన్యవాదాలు తెలుపు తున్నాను ఉద్యమకా రుల కు ఎప్పుడు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నవంతు సహాయం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి, డివిజన్ కన్వీనర్ బొట్ల పవన్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు సింగారపు సు సునీల్ ,నల్లబెల్లి అధ్యక్షులు భాస్కర్ ,తీగల అశోక్ ,మెగం తదితరులు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, మహిళా అధ్యక్షు రాలు జ్యోతి రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షు లు చీమ శ్రీనివాస్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరావు , వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ లు వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం లోని లింగపురం గ్రామానికి చెందిన నమిడ్ల సురేష్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగింది ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం తో నన్ను నియమించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీకి, డివిజన్, మండల కమిటీల నాయకులకు అందరికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి, డివిజన్ కన్వీనర్ బొట్ల పవన్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు సింగారపు సు సునీల్ ,నల్లబెల్లి అధ్యక్షులు భాస్కర్ ,తీగల అశోక్ లు పాల్గొన్నారు.

## ఉద్యోగ జీవితంలో రవి సేవలు మరువలేనిది

**● జేఎంఎం జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్**



**తొలి అక్షరం/(రాష్ట్ర బ్యూరో)అక్టోబర్ 28:** ఉద్యోగ జీవితంలో రవి చేసిన సేవలు మరవలేనివని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ అన్నారు. సోమవారం మండలంలోని మాటేడులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వీఆర్ఏ గార రవి జ్ఞాపకార్థ కూడికకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ... వీఆర్ఏగా తొర్రూర్ మండలంలో ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మరణం రెవెన్యూ శాఖలో కాకుండా మాల మహానాడు ఉద్యమానికి తీరనిలోటు అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఆ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు దాసరి ప్రకాష్ యనమల శ్రీనివాస్ చంద శ్రీనివాస్ మెరుగు సంజీవ కారం ప్రశాంత్,రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్28:** పర్వతగిరి మండలం ఏబి తండ గ్రామం లోని చాంప్లా తండాలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పిడిఎఫ్ నిధులతో మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడిన శ్రీనివాస నాయక్. ప్రజా ప్రభుత్వంలో మారుమూల తండాలకు సిసి రోడ్లు బీటీ రోడ్డు ఇతర సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రజా ప్రభుత్వంలో హరిజన గిరిజన తండాలు హరిజనవాడ లకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది అని గత ప్రభుత్వం మాటలు చెప్పినది తప్ప అభివృద్ధి పనులు శూన్యమని గత ప్రభుత్వంలో ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారు తప్ప నిధులను కేటాయించలేదని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ప్రజా సంక్షేమ కోసం మా నాయకుడు వర్ధన్నపేట శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబి తాండ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలుతి రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కిషన్ నాయక్, రమేష్ నాయక్ శ్రీనివాస్, జడ్పీ కో ఆప్షన్ మాజీ ఎండీ సర్వర్,చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్,ధూప తండా గ్రామపంచాయతీ అధ్యక్షుడు తిరుపతి, నాయక్ మోహన్ నాయక్, వీరితోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బొగ్గు,గనుల శాఖ సంప్రదింపుల సంఘం సభ్యులుగా నియమాకం పట్ల హర్షం



**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్28:** రాజ్యసభ సభ్యులు, వద్దిరాజు రవిచంద్ర బొగ్గు, గనుల శాఖ సంప్రదింపుల సంఘం సభ్యులుగా నియమితులవటం పట్లమున్నూరుకాపు సంఘం ములుగుజిల్లా ప్రతినిధులు చింత పున్నారావు పటేల్, ధనపనేని వెంకటేశ్వర్లు పటేల్, జగదాబి సాంబశివరావు పటేల్,యర్రంశెట్టి లక్ష్మి నారాయణ పటేల్, మర్రి చంద్రయ్య పటేల్,మేడ ఆదినారాయణ పటేల్, కడియాల సుదర్శన్ పటేల్, పసుపులేటి సుబ్బారావు పటేల్, రామిడి సురేష్ పటేల్, ఆకుతోట ప్రభాకర్ పటేల్, కటుకూరి సాంబశివరావు పటేల్ లు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ సంప్రదింపుల సంఘానికి ఛైర్మన్ గా బొగ్గు,గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి వ్యవహరిస్తారన్నారు.ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసిందని వారు స్పష్టంచేశారు.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా ఉన్న విషయం తెలిసిందేనన్నారు.

# ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించండి

- చదువుకునే సమయంలో చెడు ఆలోచనలను తావివ్వద్దు
- అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించాలి
- గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలపవద్దు
- మహబూబాబాద్ ఉమెన్ సెల్ మరియు షీ టీం ఎస్సై- సునంద




**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 28:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ శ్రీ జోగుల చెన్నయ్య గారి ఆధ్వర్యంలో మహబూబాబాద్ షీ టీమ్స్ ఎస్సై సునంధ మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల నందు ఫ్రెషర్స్ డే పార్టీ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ప్రసుల్లా మేడం గారి ఇన్విటేషన్ మేరకు విద్యార్థినిలకు షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమంను, ప్రెషర్స్ డే పార్టీలో భాగంగా ది: 28 -10 -2024 న విద్యార్థినిలకు మహిళల భద్రత మరియు రక్షణ ర్యాగింగ్ మరియు హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు డ్రగ్స్ మొత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎవరైనా ఈవ్ టీజింగ్ నకు గురైనప్పుడు ఎలా సంప్రదించాలి, పిటిషన్ ని ఏ విధంగా ఇవ్వాలి, మొదలగు వాటి గురించి అవగాహన కల్పించారు.మహిళలు మరియు బాలికలు మొబైల్లో ఫోటో మార్ఫింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సెల్ఫోన్లో ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇటువంటి ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని, ఆన్లైన్లో వివిధ యాప్ లో మీ ఫొటోస్ పెట్టుకోవద్దు అని, దానివల్ల మీ ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆడపిల్లల్ని లైంగికంగా వేధిస్తుంటారు కాబట్టి విద్యార్థినిలు కేవలం భవిష్యత్తు మీదనే దృష్టి పెట్టాలి తప్ప మరే ఇతర వ్యామోహాలకు ఆకర్షణలకు గురి కావద్దని షీ టీం ఎస్ఐ సునంద సూచించారు.విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల మొత్తంగా ఉండాలని, బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో, చౌరస్తాలలో, బస్టాండ్, రైల్వే స్టేషన్ ముఖ్యమైన టెంపుల్స్ ,పార్కులు ప్రాంతాలలో నిరంతరం షీ టీంలు పనిచేస్తాయని బాధితులు100 లేదా షీ టీం నెంబర్ అయినా 8712656 935,7901142009 నెంబర్లకు కానీ ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. భరోసా కోఆర్డినేటర్ జోష్నా ఒకసారి చట్టం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసుల్ల మరియు వారి యొక్క అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది అరుణ పార్వతి,రమేష్ ,భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ ఎంఎల్ఏ డా. మురళీ నాయక్ షెడ్యూల్...



**తొలి అక్షరం/మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 28:** తేదీ అక్టోబర్ 29 ఉదయం 9:30 గంటలకు మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో ని 20వ వార్డ్ పత్తిపాక ప్రాంగణంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 11:00 గంటలకు మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని కంబాలచెరువు లో చాప పిల్లల వదిలే కార్యక్రమం మధ్యాహ్నం రెండు గంటలకు మహబూబాబాద్ మండలం, కంబాలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో డీఎస్సీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం లో పాల్గొంటారు.

# జేబి కల్చరల్ ఆర్ట్ సొసైటీ, వరంగల్ వారి ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం

- కీర్తి పురస్కారం 2024 అవార్డు అందుకున్న బరిగెల వెంకన్న



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 28:** జేబి కల్చరల్ ఆర్ట్ సొసైటీ, వరంగల్ వారి ఆధ్వర్యంలో 25వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఓరుగల్లు జానపద స్వరాల జల్లు" గంధర్వులు, కీ శే కుసుమల్ల. శంకర్ (వరంగల్ శంకరన్న) ధీకొండ సారంగపాణి గర్నయాదిలో కళాకారులకు,ప్రముఖులకు అభినందన, అవార్డుల, సన్మాన పురస్కారం పద్మ శ్రీ డాక్టర్ నేరేళ్ళ వేణు మాధవ్ కళాప్రాంగణం హన్మకొండ యందు కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల కేంద్రం చెందిన జానపద, ఉద్యమ, సామాజిక చైతన్య గీతాల గాయకుడు బరిగెల వెంకటేశ్వర్లు (వెంకన్న)కు కళారంగలపై దాదాపు 30 సంవత్సరాల అనుభవం ఉన్న విషయాన్ని గుర్తించి కీర్తి పురస్కారం 2024 అవార్డుకు ఎంపిక చేసి ఈ అవార్డును జానపద, సీనీగేయ, ఉద్యమ, సామాజిక రచయిత జిల్లా పేరునే ఇంటిపేరుగా మార్చుకున్న వరంగల్ శీనన్న, జానపద, బలగం సీనిమాకు సీనీ గేయాలందించిన కాశర్ల శ్యామ్ , తెలంగాణ క్రాంతి దల్ వ్యవస్థాపకులు, సీనీ చేయు గాయకులు నీరటి ప్రణయ్ కుమార్, జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ వరంగల్ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ హరిత చేతుల మీదుగా శాలువాతో సత్కరించి మెమోంటోతో అభినందించారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ గాయకు, అవార్డు గ్రహీతలు, జానపద, నృత్యాల కళాకారులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# కంటే తిరుపతమ్మ కుటుంబాన్ని పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి



**తొలి అక్షరం/ నెక్కొండ, అక్టోబర్ 28:** వరంగల్ జిల్లానెక్కొండ మండలం కేంద్రంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ వార్డు సభ్యురాలు కంటే తిరుపతమ్మ కొద్ది రోజుల క్రితం రైలు ప్రమాదంలో మరణించగా ఆమె యొక్క చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏ జీ పీ బండి శివకుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండల నాయకులు మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భాను, ఈదునూరి ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన బానోత్ రీతిక్‌నీ అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 28:** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాసం నందు పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం (దూపతండ) కి చెందిన బానోత్ రీతిక్ ఎంబిబిఎస్ సీట్ సాధించిన సందర్భంగా నేడు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బానోత్ రితిక్ కి వైద్య విద్య పరికరాలను అందించి శాలువాతో సత్కరించి అభినందించటం జరిగింది.అనంతరం విద్యార్థుల తల్లితండ్రులను అభినందించి ఎంబిబిఎస్ విద్య పూర్తి అయ్యే వరకు మీకు ఏ అవసరం ఉన్న నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చి అలాగే ఉన్నత స్థాయికి ఎదుగాలి ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్ నాయక్, దూపతండ బూత్ కన్వీనర్ మోహన్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దరంసోతు తిరుపతి నాయక్, కాంగ్రెస్ నాయకులు పుల్ సింగ్ తో అతని తల్లి క్రాంత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు, ఉచిత కోచింగ్‌కు చొర చూపుతున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తొలి అక్షరం/పర్వతగిరి, అక్టోబర్ 28:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఉచితంగా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మొబైల్ యాప్ ద్వారా ఉచిత కోచింగ్ అందిస్తున్నారు. కనుక పర్వతగిరి మండల పరిధిలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ / డిప్లొమా / ఐటిఐ, ఏదైన డిగ్రీ , ఏదైన పీజీ చేసిన విద్యార్థులందరూ ఉచిత కోచింగ్ లో జాయిన్ అవ్వాలని పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నటువంటి అర్హులు, ఉచిత కోచింగ్ యాప్ లో కేంద్ర, మరియు రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షల సిలబస్ ప్రకారం వీడియోలు ఉంటాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలకు, ఉద్యోగుల ప్రమోషన్ పరీక్షలకు మరియు వివిధ విద్యా పోటీ పరీక్షలకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని మండలంలోని నిరుద్యోగిత అర్హత కలిగినటువంటి విద్యార్థి విద్యార్థులు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని మండల పార్టీ అధ్యక్షుడు అయినటువంటి జాటోత్ శ్రీనివాస్ నాయక్ తెలియజేయడం జరిగింది ఉచిత కోచింగ్ యాప్ లో జాయిన్ అవ్వడానికి ఈ క్రింద ఇచ్చిన గూగుల్ ఫారం కింది లింకులు ఎంటర్ చేసి యాప్ ద్వారా మీ పూర్తి వివరాలు నమోదు చేసుకోగలరు తెలియజేశారు.

# మూఢ నమ్మకాలపై అవగాహన సదస్సు..

- వాటిని పట్టించుకోవద్దన్న ఎస్ఐ ఝాన్సీ




**తొలి అక్షరం/చిన్నగూడూరు, అక్టోబర్ 28:** మండలం లోని తుమ్మల చెరువు తండా లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు.జాగృతి పోలీస్ కళాబృందం పోలీసుల ఆధ్వర్యంలో మూఢనమ్మకాలు, సైబర్ నేరాలపై కళాబృందం చేత అవగాహన సదస్సు నిర్వహించామని స్థానిక ఎస్ఐ ఝాన్సీ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ.. గంజాయి గుడుంబా.గ్రామంలో చేతబడి చేస్తున్నారని, కానీ వీరిని పోలీసులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు భావిస్తున్నారని ఆమె అన్నారు. కానీ మూఢనమ్మకాలను చట్టం నమ్మదని, ఆ విషయాన్ని గ్రామ ప్రజలకు అర్థమయ్యేలా తెలిపేందుకు కళాబృందం చేత అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు సైబర్ క్రైమ్ గురించి డయల్ 100కు, 1930 గురించి అవగాహన ప్రోగ్రాం చేశామని తెలిపారు

# కుక్కల తండా పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణీ



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 28:** రాష్ట్ర రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన ఉత్సవం సందర్భంగా మండల పరిధిలోని కుక్కల తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మండల కాంగ్రెస్ నాయకులు బానోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా JBM జిల్లా చైర్మన్ సైదీశ్వరరావు JBM కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ సమన్వయకర్త బాణోత్ రమేష్ JBm జిల్లా చెర్మెన్ సైధేశ్వరరావు గారు ఈ కార్యక్రమం లో స్కూల్ టీచర్ సతీష్ గ్రామ నాయకులు బాపు భద్రు గారు పాల్గొన్నారు

# మంత్రికి జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),అక్టోబర్28:** హైదరాబాద్ లోని రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని జన్మదిన వేడుకల సందర్భంగా కలిసి ఆయనకి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖమ్మం కాంగ్రెస్‌లో విషాదం...

**తొలి అక్షరం/ఖమ్మం, అక్టోబర్ 28:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్మోహన్ రావు గుండెపోటు తో మృతి...ఆదివారం ఉదయం 10 గంటలుకు తన నివాసంలో గుండె పోటు తో స్పృహ తప్పి పడిపోయిన జగన్....మూడు వాల్స్ బ్లాక్ అవ్వడంతో కండిషన్ క్రిటికల్..మెరుగైన వైద్య చికిత్సా నిమిత్తం హైదారాబాద్ కిమ్స్ ఆసుపత్రికి తరలింపు...చికిత్సా అందిస్తుండగా.... ఈరోజు ఉదయం 9:30 గంటలకు ప్రాణాలు వదిలిన జగన్..రేపు సాయంత్రం అంత్యక్రియలు పూర్తి అయ్యే అవకాశం



# తొర్రూర్ టౌన్ ఫోటో నూతన కార్యవర్గం

- ఛాంబర్ అఫ్ కామర్స్ తొర్రూరు నూతన కార్యవర్గం ఎన్నిక
- నూతన అధ్యక్షులు మచ్చ సురేష్
- ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధర్
- కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివాస్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ)అక్టోబర్ 28:** ఛాంబర్ అఫ్ కామర్స్ తొర్రూర్ ఎన్నికలు సోమవారం కార్యాలయం లో ఉత్కంట గా ముగిసాయి. మొత్తం 395 వ్యాపార ఓటర్ల కు గాను 372 పోలయ్యాయాని ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ తెలిపారు.ఈ ఎన్నికలు ఉదయం 7గం. లకు ప్రారంభం అయి 1గం. ముగిసాయి. మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు ను కమిటీ బాధ్యులు చేపట్టారు. అధ్యక్ష పదవికి బిజ్జాల అశోక్, మచ్చ సురేష్,ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హిరాధర్, చకిలేలాశోభన్ కోశాధికారి వల్లపు మధు, చిదిరాల శ్రీనివాస్‌లు బరిలో నిలిచారు.ఛాంబర్ అఫ్ కామర్స్ తొర్రూర్ ఎన్నికలు సోమవారం కార్యాలయంలో ఉత్కంటగా ముగిసాయి. మొత్తం 395 వ్యాపార ఓటర్ల కు గాను 372 పోలయ్యాయాని ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్ తెలిపారు.ఈ ఎన్నికలు ఉదయం 7గం. లకు ప్రారంభం అయి 1గం. ముగిసాయి. మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు ను కమిటీ బాధ్యులు చేపట్టారు. అధ్యక్ష పదవికి బిజ్జాల అశోక్, మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి పదవికి తల్లాడ హిరాధర్, చకిలేలాశోభన్ కోశాధికారి వల్లపు మధు, చిది రాల శ్రీనివాస్‌లు బరిలో నిలిచారు.అధ్యక్షులు మచ్చ. 275 బి అశోక్ 94 ఓట్లు వచ్చాయి, ప్రధాన కార్య దర్శి లుగా తల్లాడ హీరాధర్ కు 225 చకిలేలా శోభన్ కు 146,కోశాధికారి పదవికి చిదురాల శ్రీని వాస్‌కు 228,వల్లపు మధు కు 142 ఓట్లు వచ్చాయని చెప్పారు. 2024-26 సం కు నూతన పాలక వర్గం అధ్యక్షులు మచ్చ.ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధర్,,కోశాధికారి పదవికి చిదురాల శ్రీనివా స్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ కన్వీనర్ పంజాల ఉపేందర్,సభ్యులు తెలిపారు. ఈఎన్ని కల నిర్వహణ కమిటీ కన్వినర్ పంజాల ఉపేందర్ కమిటీ సభ్యులు రావు,గోపారపు .నాగేశ్వర్ రావు, రేవూరి నర్సయ్య,,తోట శ్రీనివాస్, సోమేశ్వర్, మన్నూర్ ఉమా వజనేపల్లి అనిల్ కుమార్ లు తెలిపారు.

# అస్వస్థతకు గురైన కేజీబీవి విద్యార్థులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

- బాలికలకు మెరుగైన వైద్యం అందిస్తాం:మంత్రి శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/పెద్దపల్లి, అక్టోబర్ -28:** కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికలు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రములోని కే.జి.బి.వి విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పరామర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముత్తారం మండలంలోని కే.జి.బీ.విలో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది చిన్నారి బాలికలను తరలించి 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని అన్నారు. బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఐవి ఫ్లూయిడ్స్, స్టేరాయిడైస్ మొదలగు చికిత్సను అందించామని అన్నారు. కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనే మెడికల్ హిస్టరీ ఉందని, వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు.ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లి దండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, భవిష్యత్తులో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.



# హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని పరామర్శించిన జర్నలిస్టులు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), అక్టోబర్ 28:** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం, తొర్రూరు డివిజన్ కేంద్రంలోని, ఒక షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్లి, ప్రమాదానికి గురిఅవ్వడంతో, హైదరాబాదులోని, అపోలో ఆసుపత్రిలో, కాలుకు, ఆపరేషన్, విజయవంతం చేయించుకొని, ఝాన్సీ రెడ్డి స్వగృహం నందు, విశ్రాంతి తీసుకుంటున్న క్రమంలో, నేడు, తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన, పలువురు విలేకరులు, వారి ఇంటికి వెళ్లి, యోగక్షేమాలను ఆరోగ్య పరిస్థితులను, గురించి తెలుసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో, గజ్జె ల వినోద్ రెడ్డి, , మహమ్మద్ అమీర్, వేల్తూరి పూర్ణ రామ చందర్ పెండోట కిషన్,, తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేత శీ నన్నకు నిండా నూరేళ్లు ఆయుష్ష ఇవ్వాలి

- మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా శీనన్న జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 28:** ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల హృదయాల్లో కొలువుదీరిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పాలేరు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు తాటికొండ కిరణ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో జన్మదిన వేడుకలకు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చావా శివరామకృష్ణ హాజరై అందరి సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం భారీ ర్యాలీ మధ్య వైద్య విధాన పరిషత్ చేరుకొని వైద్యులు సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చావా శివరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆయన చేసే ప్రతి పని విజయవంతం కావాలని భగవంతుని ప్రార్థిస్తూ శీనన్న పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నాడు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ గండ్ర గోపాలరావు మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ మండల నాయకులు మిరియాల విక్రమ్ రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి తాటికొండ కిరణ్ పోట్ల కిరణ్ బత్తుల రవికుమార్ మండల యువజన నాయకులు దూదిమెట్ల వెంకట్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ గుగ్గిళ్ళ అంబేద్కర్ సిరిగద్దే ఉపేందర్ కొలిచలం వెంకటేశ్వర్లు కొమ్ము భాస్కర్ పర్వతనేని నాగులు జడల రమేష్ మహేష్ తిమ్మడి వెంకట్ రావూరి యాకోబ్ రావు షేక్ జానీ సలీం దోడ్డ గురవయ్య బెల్లం రాము వెన్నం సుధాకర్ రెడ్డి పత్తి నాగేశ్వరరావు పోట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం తిరుమలాయపాలెం మండల కార్యదర్శిగా 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన కొమ్ము శ్రీను



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 28:** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పుట్టిన కొమ్ము శ్రీను చిన్నతనము నుంచి విద్యార్థి ఉద్యమాల వైపు ఆకర్షితులై విప్లవ భావాల వైపు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో కీలక పాత్ర వహించి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శిగా పార్లర్ డివిజన్ కార్యదర్శిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా అనేక విద్యార్థి ఉద్యమంలో నిర్మించి విద్యార్థి లోకంలో చెరగని ముద్ర వేసుకున్నాడు అనంతరం డివైఎఫ్ఐ మండల కార్యదర్శిగా డివైఎఫ్ఐ డివిజనల్ కార్యదర్శిగా యువతీ యువకుల సమస్యలపై పోరాడారు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్య నిఘా తన సేవలను అందించారు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఆరు అరుణ్ కుమార్ గారి నాయకత్వంలో జాన్ వెస్లీ గారి సారధ్యంలో అనేక ఉద్యమంలో పాల్గొన్నాడు పాలేరు నియోజకవర్గంలో ప్రతి దళిత వాడను సందర్శించి దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పోరాడారు ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు నిర్వహించిన కెవిపిఎస్ సైకిల్ యాత్రలో భాగంగా 75 రోజులపాటు తమ్మినేని తో యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు ఉద్యమంలో భాగంగా ప్రభుత్వాలు కొమ్ము శ్రీను పై అక్రమ కేసులు బనాయించి నాలుగు సార్లు వరంగల్ సెంటర్ జైలుకు వెళ్లడం జరిగింది అనేక అక్రమ కేసులు పెట్టి కోట్ల దింపుటం జరిగింది. అయినా వెలుతిరగకుండా మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు జల్లేపల్లి ఎంపీటీసీగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందిన అధైర్య పడకుండా మండల కేంద్రంలో ప్రజాప్రతినిధిగా నాలుగుసార్లు ఎన్నికయి గ్రామపంచాయతీలో సిపిఎం ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్నారు గ్రామంలో అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు ఉద్యమాలే ఊపిరిగా ఎర్రజెండా స్ఫూర్తితో మండలంలో ప్రజా ఉద్యమం నిర్మించాలని కోరుకుంటున్నాము సిపిఎం మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొమ్ము శ్రీను కి సిపిఎం మాజీ ఓల్డ్ టైమర్ పప్పుల శ్రీనివాసరావు న్యాయవాది టెంకటి వెంకటేశ్వర్లు తాత కరుణాకర్ పద్మనాభుల నారాయణరావు చిట్టెం న్యూస్ కరుణాకర్ రెడ్డి పద్మనాబుల సుధాకర్ కొమ్ము నాగేశ్వరరావు అభినందనలు

# మూసి ప్రక్షాళన మూసి పునర్జీవం కార్యక్రమం విజయవంతం



**తొలి అక్షరం/శాలిగౌరారం, అక్టోబర్ 28:** ఆదివారం జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో అడ్డగూడూరు మండలం మానాయకుంట గ్రామం బ్రిడ్జి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుగా మూసి ప్రక్షాళన మూసి పునర్జీవం కార్యక్రమంలో వేలాదిగా తరలివచ్చిన ప్రజలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశములకి. ప్రత్యేక ధన్యవాదాలు. తెలుపుతున్నానని అన్నారుఅదే విధంగా వేలాదిగా తరలివచ్చి మద్దతు పలికిన కాంగ్రెస్ అన్నదమ్ములకి అక్క చెల్లెలకి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు. తెలిపిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్డగూడూరు మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్.శాలిగౌరారం మండల అధ్యక్షుడు సమరం రెడ్డి.మోత్కూర్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ. కాంగ్రెస్ జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందన్నరు.

# విద్యార్థినులను పరామర్శించిన మంత్రి



**తొలి అక్షరం/పెద్దపల్లి: అక్టోబర్ 28:** సోమవారం రోజున ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో అస్వస్థతకు గురై,పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించిన రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు.వారి ఆరోగ్య పరిస్థితి పై వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో చర్చించి మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కోయ శ్రీహర్ష, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోహిణి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా విద్యార్థుల సౌకర్యార్థం క్యాంప్ ఏర్పాటు

**తొలి అక్షరం/మంథని:అక్టోబర్ 28:** మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం రోజున ఎన్టిపిసి ఆధ్వర్యంలో రోహిణి ఫౌండేషన్ సంస్థ ప్రభుత్వ,ప్రవేట్ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఉచిత డెంటల్,రక్త పరీక్షల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఈ కార్యక్రమంలో టూరిజం ఎండి ప్రకాష్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ, కౌన్సిలర్స్,కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పిండిప్రోలు గ్రామంలో ఎస్సీ కాలనీలో పోతగాని అరుణ జ్ఞాపకార్థం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

- గౌతమి విద్యాసంస్థల అధినేత కంపాటి బాబురావు ప్రమీల దంపతులు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చేతుల మీదుగా ప్రారంభించిన వాటర్ ప్లాంట్







**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 28:** పిండిప్రోలు ఎస్సీ కాలనీలో గౌతమి విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు ప్రమీల దంపతుల కుమార్తె అయిన కీర్తిశేషురాలు పోతగాని అరుణ శ్రీ జ్ఞాపకార్థం పిండిప్రోలు ఎస్సీ కాలనీలో సుమారు 6 లక్షల వేల రూపాయలతో వ్యయంతో సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్ ని ఏర్పాటు చేయగా ఆదివారం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో పోతగాని అరుణశ్రీ జ్ఞాపకార్థం ప్రజలకు మంచినీటి సౌకర్యార్థం గ్రామంలోని గౌతమీ విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు ప్రమీల దంపతు లు తమ్మినేని వీరభద్రం చేతుల మీదుగా మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసినారు పేదవాడికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహాయంగా గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో గత 15 సంవత్సరాల నుండి తన వంతు సహాయాన్ని గ్రామ ప్రజలకు అందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను ముందుండి నడిపిస్తున్న గౌతమీ విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు సేవ కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్నాడు స్వగ్రామమైన విధుల చెరువు నుండి పిండిప్రోలుకు వరకు తనదైన శైలిలో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఆకర్షితులవుతున్నాడు ఎన్నో సేవా కార్యక్రమాలు తమ బాధ్యతగా వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు చేస్తూ ఏ రాజకీయాలకు పార్టీలకు సంబంధం లేకుండా గ్రామములోని ప్రజల సౌకర్యార్థమై ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలకు ముందుండి చేయిస్తూ తనదైన శైలిలో ప్రజల గుండెలలో నిలిచిపోయే విధంగా ముద్ర వేసుకున్న కాంపాటి దంపతులు 1994 సంవత్సరం మొదలు ఆనాటి నుండి నేటి వరకు గ్రామంలోని పేదలందరికీ తన వంతు కట్యంగా పుణ్య దానాలు చేస్తున్నాడు సెంటర్లో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి అప్పటి పాలేరు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదగా విగ్రహ ఆవిష్కరణ కావించినారు వెదులా చెరువు గ్రామంలో స్వతంత్ర సమరయోధులు తన తండ్రి అయిన కామ్పాటి వీరస్వామి నేపకార్థం తన సొంత ఖర్చులతో ఆ గ్రామంలో ఎస్సీ కాలనీలో సిపిఎం పార్టీ కార్యాలన్నీ నిర్మించినాడు పిండి గ్రామంలో ఎస్సీ కాలనీలో అంబేద్కర్ ఆర్చి కి రెండు లక్షల రూపాయలు దయ్యంతో నిర్మించారు స్టేజి దగ్గర యోగాసనానికి వెళ్లే ఎదురుగా ఆర్చి నిర్మాణం చేపట్టారు 2021 కరోనా సమయంలో గ్రామంలోని పేదలకు తన వంతు సహాయంగా 500 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు చామకూరి చంద్రయ్య సెంటర్ దగ్గర సుమారు రెండు లక్షల రూపాయలతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసినారు ప్రభుత్వ పాఠశాలలో 1,50,000 రూపాయలతో అంబేద్కర్ కౌశల్ విగ్రహం ఏర్పాటు చేశారు చాకలి ఐలమ్మ పవనానికి తన వంతు సహాయం విరాళం ఇచ్చారు యాదవుల మల్లన్న గుడికి పద్మశాలి వారి వెంకటేశ్వర స్వామి గుడికి తనదైన శైలిలో విరాళాలు అందజేసి చెరగని ముద్ర వేసుకున్నారు 2004వ సంవత్సరం నుండి నేటి వరకు ఎస్సీ కాలనీలో ప్రతి సంవత్సరం వినాయక విగ్రహాలు మండపాలు ఏర్పాటు చేస్తూ అన్నదాన కార్యక్రమాలు తన సొంత ఖర్చులతో చేసేవాడు కాలనీలో ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్న కనకదుర్గ విగ్రహాలు సైతం తన సొంత ఖర్చుల తోటే పరాయిస్తున్నాడు గ్రామంలో ఏ పేద కుటుంబంలోని వ్యక్తులు చనిపోయిన వారికి తన వంతు సహాయాన్ని ఇతరనగా అందజేస్తున్నాడు గత 12 సంవత్సరాలుగా గౌతమీ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి పేద పిల్లలకు చదువుల తల్లిని తనదైన శైలిలో తక్కువ ఖర్చులతో అందిస్తున్నారు శివాలయం గుడి నిర్మాణానికి 1,50,000 విరాళం అందజేసి తన వంతు సహాయాన్ని అందించినారు ఇలా చెప్పుకుంటూ పోతే గత 25 సంవత్సరాల నుండి ఎండిపోలు చుట్టుపక్కల గ్రామాలకు తనదైన శైలిలో దానాలు ధర్మాలు చేస్తూ విద్యాదానం ఇప్పుడు చివరికి గ్రామంలోని మంచినీటి కొరత ఉన్నందున మంచినీటి దానాన్ని కూడా తన వంతు 6 లక్షల రూపాయలను ఖర్చుపెట్టి తమ కూతురు పేరున వాటర్ ప్లాంట్ ని నెలకొల్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సిపిఎం రాష్ట్ర నాయకులు బుగ్గ వీటి సరళ పొన్నం వెంకటేశ్వరరావు బండి రమేష్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ మండల సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు పద్మనాగుల సుధాకర్ పప్పుల ప్రసాద్ సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు రామనబోయిన రవి దొడ్డ లింగస్వామి పప్పుల ఉపేందర్ పిట్టల పాపారావు నాగటి సురేష్ అంగిరేకుల నరసయ్య వశపొంగు వీరన్న పప్పుల చిన్న ఉపేందర్ మట్ట సుధాకర్ కొత్తపల్లి వెంకన్న కోడి లింగయ్య తుళ్లూరి నాగేశ్వరరావు కొమ్ము నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# బీసీ గురుకులాలలో మెరుగైన సదుపాయాలు: మంత్రి పొన్నం

- కొత్తగా 8 సివోఈలు
- యూనిఫామ్ తో పాటుగా రెండు జతల నైట్ డ్రెస్సులు
- 104 స్కూల్ లలో ఆరో ప్లాంట్లు
- సోలార్ వాటర్ హీటర్స్
- ఒకేషనల్ కోర్సుల సంఖ్య పెంపు
- ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఏర్పాటు
- ఆటలు పోటీలు , కల్చరల్ కార్నివాల్ నిర్వహణ
- గురుకులతో పాటు ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ కాలేజీలను స్కిల్ యూనివర్శిటీతో కలిసి స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఏర్పాటు చేసేలా ప్రణాళిక..
- బోర్డ్ గవర్నర్స్ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు



**తొలి అక్షరం/హైదరాబాద్,28:** గురుకుల విద్యా సంస్థలలో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలతో పాటు సమగ్ర వికాస కోసం కృషి చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఎంజేపి రెసిడెన్షియల్ స్కూల్స్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధికారులతో సెక్రటేరియట్ లో తమ ఛాంబర్ లో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గత 4 బోర్డు ఆఫ్ గవర్నెన్స్ లో తీసుకున్న నిర్ణయాల్లో అమలు అయినా పనులు పెండింగ్ పనుల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో సమస్యల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీసీ విద్యార్థుల కు మెరుగైన విద్య అవకాశాలు కల్పించేలా ప్రస్తుతము ఉన్న రెండు సీఈఓ ల సంఖ్యను పదికి పెంచుతున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. ఐఐటి , ఎన్ఐటి,నీట్ లో ఇచ్చే శిక్షణను మరింత అందించేలా ఇది ఉపయోగపడనుంది. ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న రెండు స్కూల్ డ్రెస్సులు, ఒక స్పోర్ట్స్ డ్రెస్ తో పాటుగా రెండు నైట్ డ్రెస్సులు కూడా ఇవ్వాలని గవర్నర్స్ మీటింగ్ లో ఆమోదించారు. 90 ప్రాంతాలలో ఉన్న 104 గురుకుల విద్యాసంస్థలలో ఆర్ ఓ ప్లాంట్స్ , ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి గురుకుల విద్యాసంస్థల్లో సోలార్ వాటర్ హీటర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. విద్యార్థుల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని హైజేనిక్ కిచెన్ తో పాటుగా స్కూల్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని మంత్రిగారు సూచించారు. గురుకుల విద్యా సంస్థలలో 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు నవోదయ మాదిరి నేరుగా ఇంటర్ లోకి చేరేందుకు అనుమతించారు. ఇంటర్మీడియట్ బోర్డుతో అనుసంధానం చేసుకొని విద్యార్థులకు ఉపాధి కల్పించేలా అనేక వృత్తి విద్య కోర్సులను ప్రారంభించాలని మంత్రిగారు సూచించారు. డిగ్రీ కాలేజీలో పనిచేస్తున్న అధ్యాపకులకు సర్వీస్ రూల్స్ ను వర్తింప చేయాలని మీటింగ్ లో నిర్ణయించారు. వచ్చే వంద రోజుల తరువాత జరిగే సమావేశంలో సర్వీస్ రూల్స్ ఆమోదించుకోవాలని సూచించారు. అన్ని గురుకులాల్లో బుష్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు. తెల్ల ఉసిరి పెంచితే పాములు రాకుండా ఉంటాయని వాటిని పెంచాలని తెలిపారు. విద్యార్థులకు క్రీడలపై మరింత దృష్టి సారించాలనీ సూచించారు. కల్చరల్ యాక్టివిటీస్,ఇన్నోవేటివ్ ప్రోగ్రామ్స్ మరింత శ్రద్ధ వహించాలని సూచించారు.రెసిడెన్షియల్ స్కూల్స్ కి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అత్యవసరమైనవి పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ ఆర్వోస్ ప్లాంట్ లు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లో కిచెన్ ల పై ఒక నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వాష్ రూం లో ఉన్న సమస్యలు పూర్తి చేయాలని సూచించారు ఇప్పటికే అద్దె భవనాలకు 50 శాతం అద్దె చెల్లింపు పూర్తి అయినందున నవంబర్ 15 లోపు రిపేర్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని గురుకులాల్లో nss ,ncc రెడ్ క్రాస్,స్కౌట్స్ అండ్ గైడ్స్ పై విద్యార్థులకు అమలు చేయాలని గత సమావేశంలో తీర్మానం చేసుకున్నందున ప్రోగ్రెస్ పై అడిగి తెలుసుకున్నారు. బాలికలకు శారీరక మార్పులు , మానసిక పరిస్థితులపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ఐఏఎస్ ఎంజెపి స్కూల్ సెక్రెటరీ బడుగు సైదులు ఐఎఫ్ఎస్, జాయింట్ సెక్రెటరీ తిరుపతి, మద్దిలేటి, విద్యాశాఖ ఉన్నతాధికారులు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌ల ద్వారా పేదలకు చేయూత...

**తొలి అక్షరం/మానకొండూరు, అక్టోబర్ 28:** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా పేదలకు ఆర్థికంగా చేయూతనందిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని, దీన్ని ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 4.51 కోట్ల రూపాయలు మంజూరైనట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం తహశీల్దార్ నరేందర్, వ్యవసాయ అధికారి కిర్మణయి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు మెట్ పల్లి మున్సిపల్ సాధారణ సమావేశం

**తొలి అక్షరం/కోరుట్ల, అక్టోబర్ 28:** మెట్ పల్లి పురపాలక సంఘం సమావేశ హాలులో మంగళవారం సాధారణ సమావేశం 29 న ఉదయం 11.00 గం.లకు మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన నిర్వ హించడం జరుగుతుందని పురపాలక సంఘం కమిషనర్ మోహన్ తెలిపారు. కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరై సమీక్షలో పాల్గొనాలని కోరారు.

## పెండింగ్‌లో ఉన్న బిల్లులు సమస్యలు పరిష్కరించాలని వినతి



**తొలి అక్షరం/కోరుట్ల,అక్టోబర్ 28:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండ లం టిపియుయస్ (తపస్ ) అధ్వ ర్యంలో సోమవారం మిగిలిన 4 డిఎ లు మరియు 2023 జూన్ నుండి రావాల్సిన పిఆర్ సి ఏర్పాటు గురించి, పెండింగ్ లో ఉన్న బిల్లులు,తదితర పెండింగ్ సమస్యల ప్రభుత్వం పరిష్క రించలనీ కోరుతూ మెట్ పల్లి తహశీల్దార్ కార్యలయం లో డిప్యూటీ తహసీల్దార్ రాజ్ మహ మ్మద్ వినతి పత్రాన్ని తపస్ రాష్ట్ర నాయకులు ఎస్ పి లింబగిరి స్వా మి,జిల్లా నాయకులు అంకతి లిం గారెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలోర్యాగల్ల మహేష్ మెట్ పల్లి మండల్ అధ్యక్షులు నరసింహాచారి,ప్రధాన కార్యదర్శి మహేష్,జయెందెర్, మనోజ్, రాజ్ కుమార్,సతీష్,శ్యామ్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి

**తొలి అక్షరం/మంథని:అక్టోబర్ 28:** సోమవారం రోజున మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏగ్లాస్ పూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వ్యవసాయ సోదరులకు రైతులకు ఇబ్బంది పెట్టే కార్యక్రమం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు...

**తొలి అక్షరం/మంథని:** మంథని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లోఎన్ టి పి సీ వారి ఆధ్వర్యంలో రోహిణి ఫౌండేషన్ హైదరాబాద్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పిల్లలందరికీ డెంటల్ మరియు స్క్రీనింగ్ మెడికల్ క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబుతో తెలంగాణ టూరిజం ఎండి ప్రకాష్ రెడ్డి (ఐపీఎస్) కూడా ప్రారంభోత్సవానికి హాజరయ్యారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎఎస్పీ చెన్నయ్య



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),అక్టోబర్28:** తొర్రూర్ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యనికి ఎంతో దోహాతో పడతాయని మహబూబాబాద్ ఎ ఎస్పీ చెన్నయ్య అన్నారు. తొర్రూరు డివిజన్ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో గెలుపొందిన సీఐ జగదీష్ కానిస్టేబుల్ రాజు మురళీధర్ రవీందర్ తో పాటు విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఎ ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణదానం చేసిన పోలీసుల సేవలు మరువలేవి అన్నారు అమరవీరుల ఆశయాల స్ఫూర్తితో విధులకు పునర్ అంకితం అవుతామని పిలుపునిచ్చారు.

